- యాత్రికుల ట్రాక్టర్ బోల్తా.. 24 మంది దుర్మరణం
- భారత ఏఐ మార్కెట్ విలువ లక్షన్నర కోట్లు!
- చైనా హ్యాకర్ల చేతిలో మన ఇమిగ్రేషన్ డాటా
- అస్సాంలో ముస్లిం వివాహ చట్టం రద్దు!
- అడిషనల్ డీజీపీగా స్టీఫెన్ రవీంద్ర


..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

**బ్లడ్‌క్యాన్సర్‌కు కొత్త ఔషధం**

రస్‌ఫెట్రైడ్‌తో సత్ఫలితాలు

ఇకాస్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన

› 11


ఆదివారం SUNDAY 25.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+32 Pages SUNDAY Supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 241 ‖ వెల (Price) రూ.8.00 | పాడ్యమి

ఆదివారం, సూర్యోదయం: 6-37, సూర్యాస్తమయం: 6-21. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి రాత్రి 8-36 వరకు. నక్షత్రం: పూర్వఫల్గుణి రాత్రి 1-25 వరకు. వర్జ్యం: ఉదయం 7-22 నుంచి ఉదయం 9-10 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-52 నుంచి సాయంత్రం 6-20 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-46 నుంచి సాయంత్రం 5-33 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-11 నుంచి రాత్రి 7-29 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## సర్కారు ధాన్యం దర్జాగా మాయం!

- తాళం వేసిన గోదాం నుంచి 20 వేల బస్తాలు తరలింపు
- ఈ భారీ దోపిడీ వెనుక ఓ మంత్రి అనుచరుల హస్తం?
- లక్ష బస్తాల సీఎంఆర్ ధాన్యాన్ని జిల్లా దాటించిన రైస్ మిల్లర్
- విషయం తెలిసి ముఠా స్కెచ్
- స్థానికుల ఫిర్యాదుతో 300 బస్తాలు పట్టుకున్న పోలీసులు
- సీజ్ చేసిన వాహనాలను వదిలేయాలని నేతల ఒత్తిడి



మహబూబ్‌నగర్ (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/వనపర్తి (నమస్తే తెలంగాణ), ఫిబ్రవరి 24: ఓ మిల్లర్ సీఎంఆర్ ధాన్యాన్ని జిల్లా దాటించి అక్రమంగా దాచుకొన్నారు. ఆ విషయం తెలుసుకొన్న మరో ముఠా దొంగతనంగా ఆ ధాన్యాన్ని తరలించుకుపోయి అమ్ముకొంటున్నది. సినిమా కథలా ఉన్న ఈ ఘటన వనపర్తి జిల్లాలో కలకలం రేపుతున్నది. ట్విస్ట్ ఏమిటంటే దొంగసొమ్మును దోపిడీ చేసిన ముఠా వెనుక ఓ మంత్రి ఉన్నారనే ఆరోపణలు రావటమే. ధాన్యం బస్తాలు అక్రమంగా తరలించేందుకు › 3వ పేజీలో




సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం కోదండరావుపల్లిలో నీళ్లులేక బోసిపోయిన పల్లె చెరువు

# ఎటు చూసినా.. ఎండిన చెరువులే!



దుబ్బాక మండలం రఘోత్తంపల్లిలో ఎండిన పొలాన్ని పశువులకు మేతకు వదిలేసిన రైతులు

## నిరుడు ఎండల్లోనూ మత్తళ్లు.. నేడు నెర్రెలిచ్చిన చెరువులు

## ముందుచూపులేని కాంగ్రెస్ సర్కారు.. రైతన్నకు కన్నీరు

- ప్రాజెక్టులకింద 10వేలకుపైగా చెరువులకు నీటి విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం
- నీళ్లు లేక కృష్ణాలో.. నీళ్లున్నా గోదావరి బేసిన్‌లో చెరువులు నింపని సర్కార్
- 43,870 చెరువుల్లో అడుగంటిన జలాలు
- నీళ్లు లేక నెర్రెలిచ్చిన వేల ఎకరాలు
- ప్రశ్నార్థకంగా మారిన యాసంగిసాగు
- పంటను పశువులకు వదిలేస్తున్న రైతులు

› 8

**నాడు** ఎట్లుండె తెలంగాణ. నిండిన చెరువులు.. పచ్చారబోసిన ట్టుండె పంటలు.. రైతన్నల సంతోషాలు.. మొత్తంగా పచ్చందాలతో పకపకా నవ్వినట్టుండె. నిరుడు ఇదే నెలలో చెరువులన్నీ నిండుగర్భిణిని తలపించేవి. నీటి గలగలలతో మత్తళ్లు పరవళ్లు తొక్కేవి. నిండు యాసంగిలోనూ నవ్వుతూ కనిపించేవి. అంతలోనే ఎంతమార్పు! సూరీడు ఇంకా మండనే లేదు. చెరువులు వట్టిపోయాయి. ప్రాజెక్టుల నీళ్లురాక నెర్రెలుబారుతున్నాయి. కాలువలు బోసిపోయినయ్. నెర్రెలిచ్చిన భూముల్లానే రైతన్న గుండెలు పగులుతున్నయ్. వేసిన బోర్లు వెక్కిరిస్తున్నయ్. చెరువులు ఎండి.. బోర్లు నీరు పొయ్యక అన్నదాత ఆగమైతుంటే, నీళ్లు అందక పంటలు నిలువునా ఎండుతున్నయ్. ముందుచూపులేని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం రైతన్నను నిలువునా కాల్చేస్తుంటే.. అన్నదాత కన్నీరు భూమిలో నిశ్శబ్దంగా ఇంకిపోతున్నది.

## టూవీలర్ ఉందా? ఇందిరమ్మ ఇల్లు రానట్టే!

- ఫ్రిజ్, వాషింగ్‌మెషీన్ వంటివి ఉన్నాసరే..
- గతంలో లబ్ధిపొందినవారికి కూడా నో ఛాన్స్
- గృహలక్ష్మి పథకానికి కాంగ్రెస్ సర్కారు కొర్రీలు
- 360 డిగ్రీల కోణంలో దరఖాస్తుల పరిశీలన
- లబ్ధిదారుల ఎంపికకు పెరుగుతున్న షరతులు
- పథకానికి సర్కారు ఇచ్చింది 7,740 కోట్లు
- లక్ష్యానికి కావాల్సింది రూ.20,825 కోట్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): మీకు ద్విచక్ర వాహనం ఉన్నదా? చిన్న కారు ఏదైనా ఉన్నదా? అవేవీ ఇప్పుడు మీవద్ద లేకపోయినా.. ఆ వాహనాలు మీ పేరుమీద రిజిస్టరై ఉన్నాయా? ఉంటే మాత్రం 'ఇందిరమ్మ ఇల్లు' మీకు రానట్టే. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన గ్యారెంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరఖాస్తుల లిస్టుతోపాటు కండిషన్ల లిస్టు కూడా భారీగానే ఉన్నది. లబ్ధిదారుల సంఖ్యను తగ్గించటమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కండిషన్లు పెట్టినట్టు సమాచారం. కరెంటు వినియోగం ఏ మేరకు ఉన్నది? ఏసీతోపాటు ఖరీదైన విద్యుత్తు ఉపకరణాలు ఏమైనా వాడుతున్నారా? నెలనెలా కరెంటు బిల్లు ఎంత వస్తున్నది? ఉంటున్న ఇంటి అద్దె ఎంత? వంటి అంశాలపై కూడా దృష్టిపెట్టారు. దరఖాస్తుదారుల ఆర్థిక స్థితిగతులు › 2వ పేజీలో



## జనదేవతల వనప్రవేశం

- సమ్మక్క జాతర ఏర్పాట్లలో సర్కారు విఫలం
- తాడ్వాయి, మేడారం రూట్లలో ట్రాఫిక్‌జాం
- బస్సులు అందుబాటులోలేక భక్తుల తిప్పలు
- ఆర్టీసీ అధికారులపై దాడికి ప్రయత్నం

› 3








### కొత్త నేర న్యాయ చట్టాలు జూలై 1 నుంచి

**అమలుపై కేంద్రం నోటిఫికేషన్లు జారీ**

› 11

### హామీలపై అడిగే హక్కు ఓటర్లకున్నది!

- **రాజకీయ పార్టీల హామీలపై ప్రొఫార్మా సిద్ధంగా ఉన్నది**
- **కోర్టు నిర్ణయం అనంతరం అమలు చేస్తాం: సీఈసీ**

› 11



### ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా చిన్నారెడ్డి

› 2